# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 04 పేజీలు - 6 గురువారం 28 నవంబర్ 2024


## రోప్‌వే ప్రాజెక్టుపై ఆందోళన

**తొలి అక్షరం/శ్రీనగర్, నవంబర్ 27 :** జమ్మూకశ్మీర్‌లోని కాట్రా బేస్ క్యాంప్ వద్ద రోప్‌వే ప్రాజెక్టును చేపట్టాలని నిర్ణయించారు. ట్రెక్కింగ్ రూట్‌లో ఆ రోప్‌వే నిర్మించాలనుకున్నారు. కానీ రియాజీ జిల్లాకు చెందిన కార్మికులు, షాపు ఓనర్లు.. ఆ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టారు. ఈ ఘటనపై పోలీసులు 8 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. భూపిందర్ సింగ్, సోహన్ చాంద్ నేతృత్వంలోని ఆందోళనకారులు.. ప్రతిపాదిత రోప్‌వే ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. అయితే వాళ్లను పోలీసులు అడ్డుకోవడంతో.. ఘర్షణలు తలెత్తాయి. సింగ్, చాంద్‌ను అరెస్టు చేశారు. సోమవారం జరిగిన ఘర్షణకు చెందిన ఎఫ్ఐఆర్ నమోదు కావడంతో ప్రదర్శన చేపట్టారు.

## కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాల్లేవు

- మంత్రివర్గ విస్తరణ విషయమై పార్టీ అధిష్ఠానానిదే నిర్ణయం
- ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 27:** తెలంగాణలో కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాలు లేవని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. తమలో విభేదాలు అంటూ పసలేని విమర్శలు చేస్తే ప్రతిపక్షాలకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోన్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది కాకుల్లా

వివరాలు 2లో

## రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడి

- మత మార్పిడికి పాల్పడడం రాజ్యాంగాన్ని మోసం చేయడమే
- మతంపై విశ్వాసం లేకుండా మత మార్పిడి
- మత మార్పిళ్లకు కుల ధ్రువీకరణ పత్రాలు అనుమతించం
- మత మార్పిళ్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, నవంబర్ 27:** మత మార్పిళ్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మతంపై విశ్వాసం లేకుండా కేవలం రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడికి పాల్పడడం రాజ్యాంగాన్ని మోసం చేయడమే అవుతుందని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. క్రైస్తవ మతానికి చెందిన ఓ మహిళకు షెడ్యూల్డ్ కుల ధ్రువీకరణ పత్రాన్ని నిరాకరిస్తూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. కేవలం రిజర్వేషన్ ప్రయోజనాల కోసం నమ్మకం లేకపోయినా మతం మార్చుకోవడాన్ని సుప్రీం కోర్టు అనుమతించదని జస్టిస్ పంకజ్ మిథాల్, జస్టిస్ ఆర్ మహదేవన్ బెంచ్? పేర్కొంది. ఇలా చేయడం కోటా విధానం ప్రాథమిక, సామాజిక లక్ష్యాలను బలహీనపరిచినట్లే అవుతుందని తెలిపింది. అలా చేయడం బలహీన వర్గాల కోసం ఉద్దేశించిన రిజర్వేషన్ల విధానాల స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని, అది రాజ్యాంగాన్ని మోసం చేయడమే అవుతుందని అభిప్రాయపడింది. హిందూ తండ్రికి, క్రైస్తవ తల్లికి పుట్టిన సెల్వరాణి అనే ఓ మహిళ క్రైస్తవురాలిగా బాప్టిజం తీసుకుంది. ఆ తర్వాత తాను హిందువుగా ప్రకటించుకుంది. 2015లో పుదుచ్చేరిలోని

వివరాలు 2లో

## దిలావర్‌పూర్‌లో రైతుల దెబ్బకు దిగొచ్చిన రేవంత్ రెడ్డి

- లగచర్లలోనూ తప్పు ఒప్పుకొని వెనక్కి తగ్గిపో
- వెనక్కి తగ్గినంత మాత్రాన రేవంత్ రెడ్డి కిరీటం పడిపోదు
- నవంబర్ 30 నుంచి బీఆర్ఎస్ 'గురుకుల బాట
- డిసెంబర్ 7 వరకు కొనసాగిస్తాం
- విద్యను రేవంత్ సర్కార్ సంక్షోభంలోకి నెట్టింది
- సీఎం ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోవడం లేదు
- ఆర్ఎస్ ప్రవీణ్ నేతృత్వంలో అధ్యయన కమిటీ వేస్తున్నాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 27:** తప్పు ఒప్పుకొని వెనక్కి తగ్గినంత మాత్రాన రేవంత్ రెడ్డి కిరీటం ఏమీ పడిపోదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దిలావర్‌పూర్‌లో రైతుల దెబ్బకు దిగొచ్చిన రేవంత్ రెడ్డి లగచర్లలోనూ లెంపలేసుకోవాలని సూచించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.వెంటనే లగచర్లలో... అల్లుడి కోసం... అదానీ కోసం... ఇండస్ట్రియల్ కారిడార్ ముసుగులో పెడుతున్న ఫార్మా, సిమెంట్ ఫ్యాక్టరీల ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమాయకులైన గిరిజనుల భూములను దొంగచాటుగా బలవంతంగా లాక్కునే కుట్రలకు ఇప్పటికైనా తెరదించాలని పేర్కొన్నారు. అక్కడ శాంతిని నెలకొల్పాల్సి ఉందన్నారు.ఢిల్లీలో రైతుల సంఘటన శక్తిలో ఉన్న బలం ముందు దేశ ప్రధాని కూడా చివరికి వెనక్కి తగ్గిన చరిత్ర మన కళ్ళ ముందు ఉందని కేటీఆర్

వివరాలు 2లో




పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్‌పై

## హైకోర్టు ఆగ్రహం

- చనిపోతే గానీ స్పందించరా అని నిలదీత..?

## నాది బీజేపీ డీఎన్ఏ..

- ప్రశ్నిస్తే నీ డీఎన్ఏ ఏమిటని మాట్లాడుతున్నారు
- ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శలు



**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 27:** తెలంగాణలో ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది ఏమీ లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. బెదిరింపులు, తిట్ల పురాణాలు తప్ప ఏమీ సాధించలేదని అన్నారు. సమస్యలపై మాట్లాడితే నీ డీఎన్ఏ ఏమిటని మాట్లాడుతున్నారని... తన డీఎన్ఏ భారతీయ జనతా పార్టీ అని చెప్పారు. మిగిలిన వారి మాదిరి 10 పార్టీలు మారిన డీఎన్ఏ తనది కాదని అన్నారు.

వివరాలు 2లో

## గౌతమ్ అదానీపై గందరగోళం..

- లోక్‌సభలో విపక్షాల గందరగోళం
- అదానీ విషయంలో కేంద్ర సర్కార్ వైఖరి ఏమిటో చెప్పాలి
- సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపైనా చర్చ
- అసభ్యకర పోస్టుల వ్యవహారంపై కేంద్రం సీరియస్
- కఠినమైన చట్టాలను రూపొందించాన్న మంత్రి అశ్విని వైష్ణవ్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, నవంబర్ 27:** అదానీని వెంటనే అరెస్ట్ చేయాలని రాహుల్ డిమాండ్అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీపై అమెరికాలో లంచం ఆరోపణలు, ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో జరిగిన హింసాకాండపై బుధవారం లోక్‌సభలో విపక్షాలు గందరగోళం సృష్టించాయి. ఈ సందర్భంగా విపక్ష ఎంపీలు కూడా నినాదాలు చేశారు. దీంతో తొలుత లోక్‌సభ 12 గంటల వరకు వాయిదా పడినప్పటికీ, ఆ తర్వాత గందరగోళం కొనసాగడంతో రోజంతా వాయిదా పడింది. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ అదానీని అరెస్ట్ చేయాలని

వివరాలు 2లో

## ప్రజాపాలన అంటే నిర్బంధాలా..?

- నిర్బంధాలతో ఉద్యమాలు ఆగుతాయా?
- కాంగ్రెస్ పాలనను ప్రశ్నించిన ఎమ్మెల్సీ కవిత







## తెలంగాణాలో ద్వైపాక్షిక సంబంధాలకు బల్గేరియా ఆసక్తి: ఐటి మంత్రి...

# రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడి

(మొదటి పేజీ తరువాయి)

అప్పర్? డివిజన్ కర్క్ పోస్ట్?కు దరఖాస్తు చేసుకునేందుకు ఎస్?సీ సర్టిఫికెట్? ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించింది. తాను హిందూ మతాన్ని ఆచరిస్తున్నానని, అందుకే ఎస్?సీ సర్టిఫికెట్ కావాలని కోరింది. విచారణ చేపట్టిన హైకోర్టు కుల ధ్రువీకరణ పత్రం ఇచ్చేందుకు నిరాకరించి. దీనిపై సుప్రీం కోర్టులో సవాల్ చేయగా హైకోర్టును తీర్పును సమర్థించింది. పిటిషనర్? క్రైస్తవ మతాన్ని ఆచరిస్తూనే ఉన్నారని, ఆమె తిరిగి హిందూ మతంలోకి మారినట్లు ఎటువంటి ఆధారాలు లేవని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పిటిషనర్ తండ్రి షెడ్యూల్డ్ కులానికి చెందిన వ్యక్తి అయిన తర్వాత క్రిస్టియన్?గా మతం మార్చినట్లు డాక్యుమెంటరీ ఆధారాల ద్వారా స్పష్టమైనట్లు న్యాయస్థానం తెలిపింది. పిటిషన్?రకు వ్యతిరేకంగానే సాక్ష్యాలు ఉన్నాయని, కేవలం రిజర్వేషన్? ప్రయోజనాల కోసమే మత మార్పిడి చేసుకున్నట్లుగా అర్థమవుతుందని పేర్కొంది. అందుకే కుల ధ్రువీకరణ పత్రాన్ని ఇచ్చేందుకు అనుమతించమని సుప్రీం కోర్టు తీర్పులో పేర్కొంది.

# దిలావర్‌పూర్‌లో రైతుల దెబ్బకు దిగొచ్చిన రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

రాసుకొచ్చారు. అనాలోచిత నిర్ణయాలతో మొన్న లగచర్లలో లడాయికి కారణమైన రేవంత్ రెడ్డి.. తన మొండి వైఖరి వల్లే నిన్న నిర్మల్‌లో ఇథనాల్ మంటలను రాజేశారని ఆరోపించారు.తలకు మాసిన ఆలోచనలతో రేపు రేవంత్ ఏ జిల్లాలోని... ఏ పచ్చని పంట పొలాల్లో ఎలాంటి బాంబు పేలుస్తారోననే భయం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులందరిలో వ్యక్తమవుతోందన్నారు. ప్రజల అభీష్టం మేరకు నడుచుకోవడం... వారి మనోభావాలను గౌరవించడమనేది పాలకుడి ప్రాథమిక విధి అని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని గుర్తెరిగి వెంటనే నిర్మల్ తరహాలోనే... సొంత నియోజకవర్గంలో లగచర్ల సమరానికి ఫుల్ స్టాప్ పెట్టాలని హితవు పలికారు. లేదంటే జరిగే పరిణామాలకు సీఎం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు పరిశీలిస్తారు. గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టిందని కేటీఆర్ ఆరోపించారు. 11 నెలల్లో 52 మంది విద్యార్థుల మృతి చెందారని, ఇందులో 38 ఫుడ్ పాయిజన్ సంఘటనలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో ఈ ముఖ్యమంత్రి విద్యార్థులను పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి కనీసం విద్యాశాఖ మంత్రి లేదన్నారు. అయినా సీఎం ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోవడం లేదని ఎద్దేవా చేశారు. విద్యార్థులు చనిపోతున్నప్పటికీ ఒక్క సమీక్ష నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదని హెచ్చరించారు. గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరఫున అధ్యయన కమిటీ వేస్తున్నామన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీ వేస్తున్నట్లు తెలిపారు. గురుకులాలను పరిశీలించి ఈ కమిటీ నివేదిక ఇస్తుందన్నారు. ఈ అంశాలను తాము అసెంబ్లీలో లేవనెత్తుతామన్నారు.

# పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్‌పై హైకోర్టు ఆగ్రహం

### చనిపోతే గానీ స్పందించరా అని నిలదీత..?

**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 27:** నారాయణపేట జిల్లా మాగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ ఘటనపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికారులు నిద్రపోతున్నారా? అంటూ తీవ్రంగా స్పందించింది. వారంలో మూడుసార్లు ఫుడ్ పాయిజనింగ్ జరిగితే అధికారులు ఏం చేస్తున్నారని నిలదీసింది. స్కూల్‌లో ఫుడ్ పాయిజనింగ్ చాలా సీరియస్ అంశమని సీజే జస్టిస్ అలోక్ అరాధే అన్నారు. పిల్లలు చనిపోతే గానీ స్పందించరా? అంటూ హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. అధికారుల నిర్లక్ష్యానికి ఈ ఘటన నిదర్శనమని.. ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవడం లేదంటూ తలంటింది. ఘటనపై వారంలోగా కౌంటర్ దాఖలు చేస్తామని ప్రభుత్వం తరఫున న్యాయవాది హైకోర్టుకు తెలుపగా.. ఆగ్రహం వ్యక్తం చేసింది. వివరాల సేకరణకు వారం సమయం ఎందుకని నిలదీసింది. హైకోర్టు ఆదేశిస్తేనే అధికారులు పని చేస్తారా? అని నిలదీసింది. నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తే ఐదు నిమిషాల్లో హాజరవుతారని హైకోర్టు చెప్పింది. అధికారులకు కూడా పిలున్నారని.. మానవతా దృక్పథంతో వ్యవహరించాలని సూచించింది. ఘటనపై భోజన విరామం తర్వాత పూర్తి వివరాలు అందజేస్తామని ఏఏజీ కోర్టుకు తెలిపారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని హైకోర్టులో పిల్ దాఖలైంది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల్లో తరుచూ భోజనం వికటిస్తుందని ప్రభాకర్ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నారాయణపేట జిల్లా మానగూరు జడ్పీ పాఠశాలలో మంగళవారం ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసిన పిల్లలు అస్వస్థతకు గురయ్యారు. దాదాపు 30 మంది విద్యార్థులు వాంతులు, తలనొప్పి, కడుపు నొప్పితో బాధపడగా.. వెంటనే వారిని మక్తల్ ఆసుపత్రికి తరలించారు. పాఠశాలలో వారం వ్యవధిలోనే మరోసారి ఫుడ్ పాయిజనింగ్ జరిగింది. ఇంతకు ముందు 20న ఫుడ్ పాయిజనింగ్ కారణంగా వంద మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజనింగ్ కేసులు వెలుగు చూస్తున్నాయి. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గురుకుల పాఠశాలలోనూ ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. 60 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనలో చౌదరి శైలజ అనే విద్యార్థి



పరిస్థితి విషమించి.. చివరకు చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం విధితమే. శైలజకు అక్టోబర్ 30న పాఠశాలలో వాంతులు విరేచనాలు కావడంతో వాంకిడి వైద్యశాలలో చికిత్స అందించారు. ఆ తర్వాత పరిస్థితి విష మించడంతో మంచిర్యాలలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసి మెరుగైనవైద్యం కోసం హైదరాబా ద్‌లోని నిమ్స్‌కు తరలించారు. దాదాపు 20 రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్సపొందిన విద్యార్థిని గత సోమవారం తుదిశ్వాస విడిచింది.

# గౌతమ్ అదానీపై గందరగోళం..

(మొదటి పేజీ తరువాయి)

డిమాండ్ చేశారు. "చిన్నారోపణలతో ప్రజలను అరెస్టు చేసే కేంద్రం, ఇంత పెద్ద ఆరోపణల విషయంలో ఎందుకు నిశ్శబ్దంగా ఉంది?" అని ప్రశ్నించారు.అదానీ ఈ ఆరోపణలను అంగీకరిస్తాడని ప్రభుత్వం నమ్ముతుందా అని ఆయన సూటిగా ప్రశ్నించారు.లంచాల ఆరోపణలపై ప్రభుత్వం ఎలా స్పదిస్తుందో అని ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు.ఇక బీజేపీ ఎంపీ మహేష్ జెత్మలానీ మాత్రం ఈ వ్యవహారంపై కాంగ్రెస్‌ను విమర్శించారు.రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ ఈ అంశాన్ని పెద్దది చేస్తోందని పేర్కొన్నారు. "భారత గ్రోత్ స్టోరీని అడ్డుకోవడమే యూఎస్ ఆరోపణల ఉద్దేశం," అని ఆయన అన్నారు. అదానీ గ్రూప్ కాంట్రాక్టులు పొందడంలో భారత శత్రు దేశాలను కూడా దాటగలిగిందని అభిప్రాయపడ్డారు. మరోవైపు ఏపీలో సోషల్ మీడియా పోస్టులపై ప్రకంపనలు కొనసాగుతున్నాయి. సోషల్ మీడియాలో కించపర్చేలా పోస్టులు పెట్టారంటూ ఇప్పటికే అనేక మందిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సోషల్ మీడియాలో విపరీత ధోరణులు కనిపిస్తున్నాయని.. నాయకులను, మహిళలను కించపరుస్తూ పోస్టులు పెడుతున్నారని సీఎం చంద్రబాబు నాయుడు సైతం పలుమార్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టే వాళ్లను వదిలిపెట్టబోమని హెచ్చరించారు. సోషల్ మీడియాలో మహిళలను వేధిస్తున్న వారిని ఎలా నియంత్రించాలనే అంశంపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇలా సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. దేశవ్యాప్తంగా ఇదేరకమైన వ్యతిరేకత, ఆగ్రహం వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలో.. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టుల వ్యవహారంపై కేంద్రం ప్రభుత్వం లోక్‌సభ వేదికగా కీలక ప్రకటన చేసింది.. అలాంటి వాళ్ల సంగతి చూస్తామంటూ పేర్కొంది. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై సీరియస్ అయిన కేంద్రం.. అసభ్య కంటెంట్ నియంత్రించడానికి కఠిన చట్టం తెస్తామని కేంద్రం తెలిపింది. సోషల్ మీడియాలో అసభ్యకరమైన కంటెంట్‌ను తనిఖీ చేసేలా చట్టాలను రూపొందించాల్సిన అవసరం ఉందని కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ అంశంపై స్టాండింగ్ కమిటీ దృష్టిపెడుతుందని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. మనకు, విదేశాలకు సంస్కృతుల్లో చాలా తేడా ఉందని చెప్పారు.. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై.. ప్రశ్నోత్తరాల్లో ఎంపీ అరుణ్ గోవిల్ ప్రశ్నకు అశ్వినీ వైష్ణవ్ ఈ విధంగా జవాబు చెప్పారు. దినపత్రికలు, మీడియా సంస్థల్లో ఎడిటోరియల్ కంటెంట్‌ను తనిఖీ చేయడానికి ప్రత్యేకంగా ఎడిటోరియల్ వ్యవస్థ ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏవైనా తప్పులు దొర్లితే దాన్ని సరి చేస్తారని.. సోషల్ మీడియాలో మాత్రం అలాంటి వ్యవస్థ ఏదీ లేదంటూ తెలిపారు. యూజర్లు మీడియాకు మించి స్వేచ్ఛగా వ్యవహరిస్తోన్నారని, ఫలితంగా అనేక రకాల అసభ్యకరమైన కంటెంట్ పోస్ట్ అవుతోందని తెలిపారు. ఈ సమస్యను పార్లమెంటు స్టాండింగ్ కమిటీ టేకప్ చేస్తుందని.. కఠినమైన చట్టాలను రూపొందించాలని తాను కోరుకుంటున్నానని అశ్విని వైష్ణవ్ తెలిపారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో అసభ్యకరమైన కంటెంట్‌ను అరికట్టడానికి ప్రస్తుత చట్టాలను మరింత కఠినతరం చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ నొక్కిచెప్పారు.

# ప్రజాపాలన అంటే నిర్బంధాలా..?

- **నిర్బంధాలతో ఉద్యమాలు ఆగుతాయా?**
- **కాంగ్రెస్ పాలనను ప్రశ్నించిన ఎమ్మెల్సీ కవిత**

**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 27:** ప్రజాపాలన అంటూ చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాలతో పాలన సాగిస్తుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మాగునూరు జెడ్పీ హైస్కూల్‌లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలపై బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తారని, ప్రజలతో కలిసి ఉద్యమిస్తారనే భయంతో తెల్లవారుజామునే అక్రమ అరెస్టులకు తెరలేపింది కాంగ్రెస్ సర్కార్ అంటూ ధ్వజమెత్తారు. ప్రజా పాలను అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పెద్దలు, ప్రజలు నిలదీస్తారనే భయంతో బీఆర్ఎస్ నేతలు, ప్రజలను నిర్బందిస్తూ, తెలంగాణ ఉద్యమం నాటి సమైక్య రాష్ట్ర ప్రభుత్వ అణిచివేతలను తలపిస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాం మోహన్ రెడ్డి, కార్యకర్తల ముందస్తు అరెస్టును తీవ్రంగా ఖండించారు. తెలంగాణ గడ్డ పోరాటాల పురిటిగడ్డ.. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ప్రజా తిరుగుబాటులను అణిచివేయాలనుకోవడం మూర్ఖత్వమన్నారు. మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫుడ్ పాయిజనింగ్ జరిగిన విషయం తెలిసిందే. దీంతో పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ క్రమంలో మక్తల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు మద్దతుగా బీఆర్ఎస్ నేతలు ఆందోళన నిర్వహించే అవకాశం ఉందనే అనుమానంతో బుధవారం తెల్లవారు నుంచే పోలీసులు అరెస్టులకు దిగారు. అరెస్టు చేసిన నాయకులను జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. మాగనూరులో నిరసనలు, ఆందోళనలు జరుగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా డీఎస్పీ లింగయ్య నేతృత్వంలో భారీగా పోలీసులను మోహరించారు. చిట్టెం రామ్మోహన్ రెడ్డి అక్రమ అరెస్టు నిరసిస్తూ బీఆర్ఎస్ నేతలు మక్తల్ జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టగా.. వారిని పోలీసులు అరెస్టు చేశారు.



# కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాల్లేవు

(మొదటి పేజీ తరువాయి)

అరుస్తున్నారని విమర్శించారు. మంత్రివర్గ విస్తరణ విషయమై పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. కాగా, మూసీ నిర్వాసితులు వ్యాపారాలు చేసుకోవడానికి రుణ సదుపాయం కల్పిస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు. హైడ్రా, మూసీ విషయంలో పూర్తిగా ఆలోచించాకే ముందుకు పోతున్నామన్నారు. మూసీ ప్రాజెక్టు విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును తాము స్వాగతిస్తున్నామన్నారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్ నేతలు వేలాది ఎకరాలు కాజేశారన్నారు. బీఆర్ఎస్ నేతలు కాజేసిన భూముల వివరాలను బయటకు తీస్తామన్నారు.

# నాది బీజేపీ డీఎన్ఏ..

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను డిసెంబర్ 1 నుంచి 5 వరకు ప్రజలకు వివరిస్తామని తెలిపారు. రాజకీయ పార్టీల ఆరోపణలు, ప్రత్యారోపణలతో రాష్ట్రం నష్టపోతుందని చెప్పారు. రాష్ట్రంలో రాజకీయ వ్యవస్థ భ్రష్టుపడుతోందని... కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా నిర్మాణాత్మక పాలనపై దృష్టి సారించాలని హితవు పలికారు.

# తెలంగాణాలో ద్వైపాక్షిక సంబంధాలకు బల్గేరియా ఆసక్తి: ఐటి మంత్రి...



**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 27:** తెలంగాణాతో వాణిజ్య, సాంస్కృతిక రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలు నెలకొల్పేందుకు బల్గేరియా ఆసక్తితో ఉందని భారత్ లో ఆ దేశ రాయబారి డా.నికోలాయ్ యాంకోవ్ వెల్లడించారు. బుధవారం నాడు సచివాలయంలో ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో భేటీ అయ్యారు.ఆ దేశపు కాన్సులేట్, సుచిర్ ఇండియా ఇన్ ఫ్రా సిఇఓ డా. కిరణ్ కుమార్ ఆయనతో ఉన్నారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య, పారిశ్రామిక పెట్టుబడులకు సంబంధించి ఒక కామన్ ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు అంగీకరించారు. నూతన ఆవిష్కరణలు, ఫార్మా, లైఫ్ సైన్సెస్ లో తమ రాష్ట్రంలో అద్భుతమైన ఎకోసిస్టమ్ ను అందుబాటులోకి తీసుకొచ్చామని ఆయనకు వివరించారు. త్వరలో ఇరు దేశాల ప్రతినిధులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి చర్చలు జరిపాలని శ్రీధర్ బాబు చేసిన ప్రతిపాదనకు డా.నికోలాయ్ యాంకోవ్ సంసిద్ధత వ్యక్తం చేసారు. సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు చింతకుంట వెంకటరమణా రావు (పెద్దపల్లి), మందుల సామేల్ (తుంగతుర్తి), పరిశ్రమల శాఖ కమిషనర్ డా. మల్సూర్, టీజీఐఐసీ సిఇఓ వి. మధుసూదన్ లు పాల్గొన్నారు.

# దిలావర్పూర్‌లో ఉద్రిక్తత... పోలీసులపై రాళ్ల దాడి

**తొలి అక్షరం/నిర్మల్:నవంబర్ 27:** నిర్మల్ జిల్లా దిలావర్ పూర్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇథనాల్ ఫ్యాక్టరీ వద్దంటూ రైతులు ఆందోళనలు చేపట్టారు. 61వ నెంబర్ జాతీయ రహదారిపై ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా నాలుగు గ్రామాల రైతులు నిరసనలు తెలిపారు. మంగళవారం నుంచి స్థానికులు ఆందోళన చేస్తున్నారు. నిన్న ఆర్‌డిఓను నాలుగు గ్రామాల రైతులు నిర్భందించారు. పోలీసులపై ఆందోళనకారులు రాళ్లు రువ్వారు. పురుగుమందు డబ్బాలతో మహిళలు నిరసన తెలిపారు. రోడ్లపైకి ఒక్కసారిగా ఆందోళనకారులు దూసుకొచ్చారు. ఈ ఆందోళనతో 10 కిలోమీటర్ల మీర వాహనాలు నిలిచిపోయాయి. భైంసా నుండి వచ్చే వాహనాలను కల్లూర్, నర్సాపూర్ గ్రామాల నుండి నిర్మల్ వెళ్లడానికి మళ్ళించారు. నిర్మల్ నుండి భైంసా వెళ్లే వాహనాలను నాలుగు సిరివాపూర్ గ్రామం వద్ద నిలిపివేశారు. దీని వల్ల వాహనాలు రాకపోకలకు చాలా ఇబ్బందులు ఏర్పడ్డాయి.



## వధువరులను ఆశీర్వదించిన యశస్విని రెడ్డి, పాలకుర్తి కాంగ్రెస్ ఇన్చార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 27:** బుధవారం శంషాబాద్ జీఎంఆర్ అరెనా లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి సోదరులు అనుముల జగదీశ్వర్ రెడ్డి, రజిత కుమార్తె రిత్విక అభిజిత్ రెడ్డి వివాహమహోత్సవ వేడుకల్లో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి మరియు పాలకుర్తి నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు భారీ విరాళం

**పెంజర్ల గ్రామానికి చెందిన మామిడి యుగంధర్ రెడ్డి 25 లక్ష రూపాయల సాయం**



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 27:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణంలో నూతనంగా నిర్మించబోతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం కోసం దాతల సహకారం భారీ విరాళాలతో ముందుకు సాగుతోంది. కొత్తగా నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల కు ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పిలుపుతో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కొత్తూర్ పెంజర్ల గ్రామానికి చెందిన మామిడి యూగందర్ రెడ్డి 25 లక్షలు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి కి చెక్ రూపంలో అందజేశారు. కళాశాల భవన నిర్మాణం కోసం సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.



# గొల్ల కురుమల హక్కుల సాధనకై డిసెంబర్ 9న ప్రజాభవన్ ముట్టడి జయప్రదం చేయండి

- జీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య
- జీఎంపీఎస్ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ జి శ్రీనివాస్‌కు వినతి

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 27:** గొల్ల కురుమల హక్కుల సాధనకై డిసెంబర్ 9న గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా భవన్ ముట్టడి కార్యక్రమాన్ని గొర్ల పెంపకం దారులు, గొల్ల కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జీఎంపీఎస్) జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య పిలుపునిచ్చారు. బుధవారం తొర్రూరు మండల కమిటీ అధ్యక్షులు ఎద్దు ఐలయ్య ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ జి శ్రీనివాస్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం తీసుకున్న తహసిల్దార్ జి శ్రీనివాస్ మాట్లాడుతూ మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి చేరవేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కొమ్మనబోయిన యాకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గొల్ల కురుమలను మోసం చేస్తుందని, ఎన్నికల ముందు బిసి డిక్లరేషన్ లో గొల్ల కురుమలకు గత ప్రభుత్వం గొర్రెలను ఇస్తానని గొల్ల కురుమలను మోసం చేసిందని వాటికి బదులుగా రెండు లక్షల రూపాయలతో గొర్రెలకు బదులుగా నగదు బదిలీ చేస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. హామీ ఇచ్చి కూడా సంవత్సరం గడుస్తున్నప్పటికీ గొల్ల కురుమల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ఎలాంటి ముందుచూపుగా లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గొర్రెలకు



నట్టల మందులు, వెటర్నరీ హాస్పటల్లకు సరిగా మందులు సరఫరా చేయడం లేదని దానివల్ల ప్రైవేట్ వైద్యం మీద గొల్ల కురుమలు ఆధార పడాల్సి వస్తుందని.. దానివల్ల వేలాది రూపాయలు నష్టపోతున్నారన్నారు. 50 సంవత్సరాలు నిండిన గొల్ల కురుమలకు ఐదువేల రూపాయల పింఛన్ ఇవ్వాలని, రాష్ట్రంలో ఉన్న అన్ని గొర్రెలకు మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు. గ్రామాలలో కుక్కల బెడద ఎక్కువైందని... కుక్కల బెడదతో గొల్ల కురుమలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కుక్కలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, కుక్కల దాడిలో చనిపోయిన గొర్రె కాపరుల కుటుంబాలకు ప్రభుత్వమే ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చి కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని లేనియెడల గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం నాయకులు చేను రామకృష్ణ, సర్వి నాగరాజు, పెద్దబోయిన శ్రీను, కావటి అరవింద్, బి.మురళి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ వై కే- మై భారత్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 27:** నెహ్రూ యువ కేంద్రం వరంగల్ జిల్లా యువజన అధికారి అన్వేష్ చింతల అధేశాల మేరకు మాదక ద్రవ్యాల దుర్వినియోగం లేని సమాజ స్థాపన లక్ష్యంగా నెహ్రూ యువ కేంద్ర వరంగల్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నియంత్రణపై కళాశాల సెమినార్ హాల్లో వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా విచ్చేసిన సి డబ్ల్యు సి చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి మరియు డాక్టర్ రంజిత్ కుమార్ , మరియు నార్కోటిక్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా నార్కోటిక్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్స్ రవీందర్ మాట్లాడుతూ.. యువత కి మాదక ద్రవ్యాల కి బానిస కాకుండా ఉండడానికి సూచనలు చేశారు. మరియు పిపిటి ప్రెజెంటేషన్ తో యువత కి మాదక ద్రవ్యాలు తీసుకుంటే యువత




మరియు విద్యార్థుల జీవితంలో ఏ లాంటి అనర్థాలు జరుగుతాయో వివరించడం జరిగింది. ముఖ్య ప్రసంగికులుగా విచ్చేసిన ప్రముఖ సైక్రియాటిస్టు డాక్టర్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో యువత ఎక్కువగా మత్తు పదార్థాల బారిన పడి జీవితాలను పాడు చేసుకుంటున్నారని, క్షణిక ఆనందం కోసం నిండు జీవితాన్ని బలి చేసుకోవద్దని, ఒకసారి అలవాటైతే అది వ్యసనంగా మారుతుందని మత్తుకు బానిసలు కావద్దని యువతకు సూచించారు. తమ చుట్టూ పక్కల ఎవ్వరైనా మాదక ద్రవ్యాలు సేవిస్తూ కనిపిస్తే డైల్ 100 నెంబర్ మరియు హెల్ప్ లైన్ నంబర్ 1933 కి తెల్పవల్సిందిగా యువతను కోరారు.ఈ కార్యక్రమంలో సి డబ్ల్యు సి చైర్‌పర్సన్ డాక్టర్ నాగవాణి , అధ్యాపక బృందం ,నారాయణ ,రాంబాబు,లక్ష్మీ బంజారా యువజన సంఘం అధ్యక్షుడు ఎన్ రమేష్ నాయక్,మరియు నవయువజన సంఘం అధ్యక్షుడు బి వీరన్న , తదితరులు పాల్గొన్నారు.

## డోర్నకల్, నర్సింహాల పేట ఉమ్మడి మండలాల్లో ఇంటిగ్రెటెడ్ స్కూల్ నిర్మించాలి

- బిఆర్ఎస్ జిల్లా నాయకులు బండి రమేష్



**తొలి అక్షరం/నరసింహుల పేట నవంబర్ 27:** తెలంగాణ రాష్ట్ర వ్యాపితంగా మంజూరు అయిన యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ స్కూల్ నిర్మాణం నర్సింహుల పేట, డోర్నకల్ ఉమ్మడి మండల కేంద్రాల్లో ఏదో ఒక చోట జరుపాలని జిల్లా అధికారులను, ప్రజా ప్రతినిధులను బిఆర్ఎస్ జిల్లా నాయకులు బండి రమేష్ కోరారు బుధవారం తొలి అక్షరముతో ఆయన మాట్లాడుతూయంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ స్కూల్ నిర్మాణం కోసం రెండవ దశలో రాష్ట్ర వ్యాపితంగా 26 స్కూల్స్ మంజూరు కాగా, అందులో ఒక్కటి డోర్నకల్ నియోజకవర్గం కోసం మంజూరు కావడం హర్షనీయం. జిల్లాలో ముఖ్యంగా గిరిజన, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్శిశిస్తున్నారని ఈ సందర్భంగా బండి రమేష్ అన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో ఇప్పటికే కురవిలో రెండు ఏకలవ్య గురుకులాలు, మరిపెడలో రెండు గురుకులాలు ఉన్నాయని, డోర్నకల్, నర్సింహాలపేట ఉమ్మడి మండలాల్లో అన్ని మండలాల లాగే మోడల్ స్కూల్స్ ఉన్నాయని, ఇంత వరకు ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, ప్రభుత్వ గురుకులాలు లేని మండలాలు అయిన ఈ మండలాలకు ప్రస్తుతం మంజూరు అయిన యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ స్కూల్ / కాలేజీ నిర్మాణం చేయాలి.

## ఏ,ఐ,సీ, సీ అధ్యక్షులు ఖర్గేని కలిసిన ఎమ్మెల్యే దొంతి



**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 27:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ని మర్యాద పూర్వకంగా కలిసిన వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి , న్యూఢిల్లీ లోని 10 రాజాజీ మార్గం నందు గల ఏ ఐ సీ సీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ని సగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి పలు విషయాలపై చర్చించిన వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.

## నేడు బ్రూస్‌లీ 84వ జన్మదినం

- జన్మదిన వేడుకలు నిర్వహించిన న్యూ పవర్ కుంగ్ ఫు మాస్టర్ అహ్మద్ ఖాన్



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 27:** కరవాలములనే ఆయుధములుగా మలిచి, కరాటే విద్యలో మహామహులని మట్టి కరిపించి, ఆయుధం లేకుండా కరాటే యుద్ధ విద్యలో ఎంతో ఎత్తుకు ఎదిగిన ప్రపంచ ప్రజలందరి ఆరాధ్యుడు నేటికీ కరాటే అంటే అందరికి గుర్తు వచ్చే ఏకైక యోధుడు బ్రూస్ లీ 84వ జన్మదినం సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని న్యూ పవర్ కుంఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ ( బ్రూస్ లీ ) తన విద్యార్థులతో కలిసి జన్మదిన వేడుకలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కేక్ కట్ చేయించి బ్రూస్ లీ జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ జన్మదిన వేడుకల్లో న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీలో కరాటే విద్యలు నేర్చుకుంటున్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకలుగా అప్ గ్రేడ్ చేయాలి..

- ప్రగతిశీల యువజన సంఘం
- జిల్లా కార్యదర్శి కందలా రంగయ్య డిమాండ్..






**తొలి అక్షరం/నెల్లికుదురు, నవంబరు27:**నెల్లికుదురు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల హాస్పిటల్ అప్ గ్రేడ్ చేయాలని ప్రగతిశీల యువజన సంఘం( పివైఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల రంగయ్య అన్నారు.బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నెల్లికుదురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్పిటల్ క్లీనింగ్ కోసం స్కావెంజర్స్ ని నియమించి హాస్పిటల్ శుభ్రతను రోగుల ఆరోగ్యాలను కాపాడాలని అన్నారు. హాస్పిటల్ కు వైద్యం కోసం వచ్చే పేషంట్లకిత్రాగటానికి మంచినీరు దొరకని దుస్థితి ఉందని ఆయన ఆరోపించారు. 36 రకాల టెస్టులు చేస్తున్నామని చెబుతూ అరకొర టెస్టుతో కాలం వెళ్ళదిస్తున్నారని అన్నారు. సరైన వైద్య సౌకర్యాలు మందులు అందక ఆవేదనతో పేద దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల ప్రజలు ప్రైవేట్ హాస్పిటాల్స్ కు వైద్యంకోసం వేలకు వేలు ఖర్చు చేసి ఖరీదైన వైద్యాన్ని పొందలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని,పేదలకు వైద్యం అందించటానికి వెంటనే ప్రత్యేక నిధులను విడుదల చేయాలని ఆయన కోరారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన ఈ సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఏఐకే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు బండపల్లి వెంకటేశ్వర్లు, ఏఐకే ఎం ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పల్లెల పాపారావు, జిల్లా నాయకులు బూర్గుల మోష పాల్గొన్నారు.

# నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం

- ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిధిగా హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు





**తొలి అక్షరం/షాద్ నగర్, నువంబర్ 27:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసింది. ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా తుమ్మల నాగేశ్వరరావు హాజరుకాకగా ,స్థానిక ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు హాజరయ్యారు.మార్కెట్ కమిటీ నూతన అధ్యక్షురాలు సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ బాబర్ ఖాన్,డైరెక్టర్ కర్ణాకర్ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి శాలువతో సన్మానించి షీల్డ్ అందజేశారు.వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ సభ్యులు రవి నాయక్, శివ రెడ్డి, నర్సిములు, సురేష్ గౌడ్, వెంకట నరసింహ రెడ్డి, మల్లయ్య, భాస్కర్, వెంకట్ రెడ్డి, భరత్, సందీప్ కుమార్, నవీన్, దామోదర్ రెడ్డి అందరు ప్రమాణ స్వీకారం దిగ్విజయంగా చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు, ముఖ్య అతిథి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు ప్రతాప్ రెడ్డి, కిష్టయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య తో పాటు నియోజకవర్గంలోని ప్రముఖ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి దేవాలయం ఒక ఆధ్యాత్మిక కేంద్రం

- ప్రతి ఆధ్యాత్మిక కేంద్రం సనాతన ధర్మానికి నిలయం
- ప్రతి ధర్మ నిలయం హిందూ రక్షణకు వలయం
- మొగలిగిద్ద గ్రామంలో నూతనంగా శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట
- తన వీరాభిమాని గుట్ట రాజు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 27:** దేవాలయాలు పవిత్రతకు చిహ్నాలు, ఆధ్యాత్మిక కేంద్రాలు, ఆధ్యాత్మిక కేంద్రాలు సనాతన హిందూ ధర్మం నిలయాలు, ధర్మనెలాలు నిరంతరం హిందూ రక్షణకు వలయాలు. సమాజంలో హిందూ రక్షణ జరగాలంటే దేవాలయాల్లో ఆధ్యాత్మిక శోభ వెలుగొందాలి. ఆధ్యాత్మిక శోభ వెలుగొందాలంటే పురాతన దేవాలయాలు పునర్నిర్మాణం జరగాలి. అలా పునర్నిర్మాణము జరిగి నవీన శోభను సంతరించుకొని విగ్రహ ప్రతిష్ట శుభ ముహూర్త కార్యక్రమానికి ముందు జరిగిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అనుచరుడు గుట్ట రాజు ఆధ్వర్యంలో మొగిలిగిద్ద శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద జరిగింది. ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి తన అభిమాని కొరకై ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ప్రత్యేకంగా విచ్చేసి, పూజా కార్యక్రమాలలో మరియు అన్న ప్రసాద్ వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనుమారి వెంకటయ్య, గుట్ట రాజ్, రాధాకృష్ణ అనుమారి రాజు, కుమ్మరి మహేష్, కిరణ్, డాక్టర్ అంజయ్య, రవి, అంజి, గ్రామస్థులు తదితరులు పాలొగొన్నారు.



# రెండు వర్గాల మధ్య విద్వేషాన్ని కలిగించే మెసేజ్లను సోషల్ మీడియాలో పోస్ట్ చేయకూడదు

- నెక్కొండ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్



**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 27:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల ప్రజలకు తెలియచేయునది ఏమనగా వాట్సఅప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ మరియు సోషల్ మీడియా లలో మత విద్వేషాలకు సంబంధించినవి గాని, వ్యక్తిగత ప్రతిష్టకు సంబంధించినవి గాని, రెండు మతాల మధ్య విద్వేషాన్ని పుట్టించే మెసేజ్లు కానీ, రెండు వర్గాల మధ్య విద్వేషాలు పట్టించే మెసేజ్లు కానీ, గ్రామాలలో గ్రూపుల మధ్య తగాదాలు రేపే విధంగా మెసేజ్లు పెట్టిన గాని కొత్త చట్టాల ప్రకారం వారి పైన కఠినమైన చర్యలు తీసుకోబడును. అదేవిధంగా అలాంటి మెసేజ్లను ఫార్వర్డ్ చేసిన గాని గ్రూప్ అడ్మిన్ పైన మరియు ఫార్వర్డ్ చేసిన వ్యక్తులపైన కేసులు నమోదు చేయబడును,కాబట్టి గ్రూప్ అడ్మిన్ అలాంటి విషయాలు గ్రూపులలో మెసేజ్ పెడితే వెంటనే వాటిని తొలగించి గ్రూపులో నుంచి పెట్టిన వ్యక్తిని రిమూవ్ చేసే విధంగా గ్రూప్ అడ్మిన్ యొక్క బాధ్యతగా ఉండగలరు నెక్కొండ ఎస్ ఐ మహేందర్ రెడ్డి.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- తహశీల్దార్ నాగరాజు,మండల ప్రత్యేక అధికారి ప్రేమ్ కుమార్



**తొలి అక్షరం/నర్సింహులపేట,నవంబర్26:** వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని తహశీల్దార్ చప్పిడి నాగరాజు, మండల ప్రత్యేక అధికారి,జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ అన్నారు.బుధవారం నర్సింహులపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు.ప్రతి రోజు మెనూ ప్రకారం భోజనం అధిస్తున్నారా.. లేదా..అనేది విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ఉపాధ్యాయురాలు తదితరులు ఉన్నారు.



# జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అధ్యక్షులకు పుట్టినరోజు శుభాకాంక్షలు

- తెలియజేసిన సీ,ఈ, ఓ, మోడెం సురేష్



**తొలిఅక్షరం/నెక్కొండ, నవంబర్ 27:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన నెక్కొండ పిఎసిఎస్, సీ ఈ వో మోడెం సురేష్ ఆధ్వర్యంలో తెలంగాణ కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షులు మారినేని రవీందర్రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.తెలంగాణ కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అధ్యక్షులు మారినేని రవీందర్ రావు కి జన్మదిన శుభాకాంక్షలుతెలియజేయడం జరిగింది, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని రాష్ట్రస్థాయి ఎదగాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర సహకార సంఘాల ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడెం సురేష్ ( వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు)అలుగునూరి వెంకటయ్య , కోశాధికారి, ఆర్, రమణాచారిలు పాల్గొనడం జరిగింది.

# తొర్రూర్ పట్టణ రక్షణ లోకల్ ఆటో యూనియన్ ఏకగ్రీవ ఎన్నిక

- అధ్యక్షులుగా మంగళపల్లి ప్రసాద్ కార్యదర్శిగా గుండాల రంజిత్ నియామకం






**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) నవంబర్ 27:** తొర్రూర్ పట్టణ కేంద్రంలో బుధవారం జరిగిన రక్షణ లోకల్ ఆటో యూనియన్ సమావేశంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ యొక్క ఆటో యూనియన్ అధ్యక్షులుగా మంగళపల్లి ప్రసాద్ ప్రధాన కార్యదర్శిగా గుండాల రంజిత్ ఉపాధ్యక్షులుగా గొల్లపల్లి నరేష్ కోశాధికారిగా వేల్పుల వెంకన్న మరియు తదితర కమిటీనీ మెజారిటీ కమిటీ సభ్యుల ఆమోదంతో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ నాయకులు మంగళపల్లి యాకయ్య, యాకయ్య, గుండాల వెంకన్న,వెంకన్న చిలుక మల్లేష్, గూడెల్లి దయాకర్ బందు, వెంకటేష్ గద్దల సతీష్ పాల్గొన్నారు.

# పాఖల సరస్సు నందు కార్తీక వన సమారాధన

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్27:** పాఖల సరస్సు ఉధ్యానం వనమందు కార్తీక వన దామోదర వ్రత సమారాధన (వన భోజనాలు) ఘనంగా జరిగాయి.నభూతో నాభవిష్యతి అన్న చందాన పోటెత్తిన భక్త మహిలలు బంధు జనగణముతో, ఏసియా లోనే అతి పెద్దదైన పాఖలా సరస్సు సుందరమైన అటవీ వృక్షాలు సెలయేరు వద్ద సమారాధన కార్యక్రమం వేదికగా ఉదయం 11 గంటలకు అర్చకులు ముడుంబై. రామానూజాచార్య, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ శ్రీ ఎర్ర. జగన్మోహన్ రెడ్డి, వెంశెట్టి శ్రీనివాస్,కమిటీ బృందం వారి సారధ్యంలో తోలుత మహిళలు శ్రీ లలితా శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణము,కార్తీక దామోదర వ్రతములు శ్రీ ముడుంబై రామానూజా చార్య వారి వేద మంత్రాల మధ్య వన సమారాధన ఘనంగా జరిపించారు, సాంస్కృతిక కార్యక్రమము, ఆటపాటలతో, ఉత్సాహంగా ఉల్లాసంగా, ఆనందోత్సాహాల మధ్య మధ్యాహ్నం వరకు కొనసాగింది, ఆనంతరం సాపాటు కార్యక్రమంతో కార్యక్రమం సుసంపన్నం ఐనది పురోహితులు శ్రీఖరాచార్య, రంగనాధ స్వామి, మహిళలు, శిరీష, లక్ష్మీ, పద్మ, శ్రీవిద్య, శ్రవంతి శారదా సత్యలక్ష్మి సరళ, వికాస తరంగిని బాధ్యులు భక్తులు, కోటా శ్రీనివాస, రేణుక, లక్ష్మీ,కల్పన పాల్గొని కార్యక్రమం సుసంపన్నం చేశారు.



# షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

- పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు,స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యేలు ప్రతాప్ రెడ్డి,బిశ్వ కిష్టయ్య







**తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 27:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం అట్టహాసంగా నిర్వహించారు. షాద్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్పర్సన్ గా సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ గా మహమ్మద్ బాబర్ అలీ ఖాన్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగా ఎన్నుకున్న సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ అలాగే షాద్నగర్ మాజీ శాసనసభ్యులు చౌలపల్లి ప్రతాపరెడ్డి,బిశ్వం కిష్టయ్య, మరియు రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ శంకర్ లాంటి వ్యక్తి ఎమ్మెల్యేగా దొరకడం షాద్నగర్ ప్రజల అదృష్టమని అన్నారు అలాగే నూతన పాలకవర్గానికి అభినందనలు తెలుపుతూ మొదటిసారి ఎమ్మెల్యే ఇందిరా హయాంలో షాద్నగర్ రావడం జరిగిందని మళ్లీ వ్యవసాయ శాఖ మంత్రిగా నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారంలో పాల్గొనడం సంతోషించేదగ్గ విషయమని అన్నారు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని షాద్నగర్ చాలా వెనుకబడిన ప్రాంతమని ఉమ్మడి రాష్ట్రంలో అన్ని జిల్లాలు సముచిత న్యాయం జరిగిన ఉమ్మడి పాలమూరు జిల్లాకు సరేనా నీటి వసతి లేక వెనుకబాటుకు గురైందని అన్నారు. అందులో షాద్నగర్ ప్రాంతం కూడా ఒకటని కానీ ఇక్కడ భూముల ధరలు ఆకాశాన్ని అంటుతున్న తరుణంలో భవిష్యత్తులో బంగారమైన దొరుకుతుందేమో గాని భూములు దొరకవని హైదరాబాద్ మహానగరానికి కూతబెట్టి దూరంలో షాద్నగర్ ప్రాంతం ఉండడం మీ అదృష్టమని అన్నారు. అలాగే ఎమ్మెల్యే కోరిన విధంగా అదనంగా కొందుర్గు వ్యవసాయ మార్కెట్ కమిటీని త్వరితగతిన ఏర్పాటు చేయడానికి హామీ ఇస్తున్నాను అని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి తెలంగాణ రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రంగారెడ్డి జిల్లాలోని కోహెడ ప్రాంతంలో అత్యాధునిక వ్యవసాయం మార్కెట్ ను ఏర్పాటు చేయడానికి అంగీకారం తెలపడం జరిగిందని కోహెడలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ప్రతి వస్తువును అమ్మడానికి మరియు కొనడానికి అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. దేశంలోనే మొదటిసారి 47 వేల కోట్ల రూపాయలు వ్యవసాయానికి బడ్జెట్లో కేటాయించడం జరిగిందని. ఇంత పెద్ద మొత్తంలో దేశంలో ఎక్కడ ఏ రాష్ట్రం కూడా కేటాయించలేదని తెలిపారు అలాగే వరి దిగుబడిలో దేశంలోనే మొదటి స్థానంలో తెలంగాణ నిలవడం మన ప్రభుత్వం గర్వకారణం అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ మరియు డైరెక్టర్లకు చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డికి వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ బాబర్ ఖాన్ కు కాంగ్రెస్ పార్టీ తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తల అద్దేశించి ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ పార్టీకి అండగ ఉన్న కార్యకర్తలకు సముచిత స్థానం దక్కడం వారి పనితీరుకు నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి పనిచేసే ప్రతి కార్యకర్తను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో వారికి సముచిత న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా వ్యవసాయ మార్కెట్ కమిటీలు దళారీల వ్యవస్థ పట్టిపీడిస్తుందని ఈ దళారీల వ్యవస్థ వలన రైతులు నష్టపోతున్నారని ఈ వ్యవస్థను రూపుమాపడానికి కొత్తగా ఎన్నికైన సభ్యులు దృష్టి సారించాలని అన్నారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని 24 వేల మంది రైతులకు 180 కోట్ల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందని ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు అనుగుణంగా రైతులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు, మాజీ డైరెక్టర్లు, పలు మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, పలు శాఖలో చెందిన అధికారులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

---

# శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంచుతున్న వైజ్ఞానిక ప్రదర్శన

- విద్యార్థుల ఆలోచన దృక్పథానికి ప్రాజెక్టు రూపకల్పనలు
- వైజ్ఞానిక శాస్త్ర ప్రదర్శనలో సత్తా చాటుతున్న విద్యార్థులు
- సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో భిన్నమైన ప్రాజెక్టుల ప్రదర్శన






**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్27:** వరంగల్ జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ కు అనుసంధానంగా ఈ సంవత్సరం కోసం ఇన్స్పైర్ అవార్డ్స్ కింద ఎంపిక కాబడినటువంటి ప్రాజెక్టుల ప్రదర్శనను నర్సంపేట మండలంలోని శివాని పబ్లిక్ స్కూల్లో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న సైన్స్ ఫెయిర్ కు విశేష ఆదరణ లభిస్తు న్నది వరంగల్ జిల్లా వివిధ మండలాల ప్రభుత్వ ప్రయి వేటు నుండి విద్యార్థులు తమ ప్రతిభ పాట వాళ్ళతో తయారు చేసినటువంటి శాస్త్రీయ పరిజ్ఞానానికి సంబంధించినటువంటి గణిత సైన్స్ కు సంబంధించినటువంటి అనేక అంశాలను ప్రాజెక్టు రూపంలో నమూనా రూపంలో తయారు చేసినటువంటివి ఆకర్షణగా విశేష ఆకర్షణగా నిలుస్తున్నాయి విద్యార్థుల యొక్క వైజ్ఞానిక ప్రతిభ ప్రదర్శించడానికి అనువైన వేదికగా సైన్స్ ఫెయిర్ నిర్వహణా ముఖ్య పాత్ర పోషిస్తుంది విద్యార్థులు ప్రదర్శిస్తున్నటువంటి అనేక విభాగాలకు చెందినటువంటి ప్రాజెక్టులను ఎంపిక క్రమంలో సంబంధిత విభాగాలకు చెందినటువంటి నిపుణత కలిగినటువంటి పర్యవేక్షకులు విద్యార్థులు ప్రదర్శిస్తున్నట్టి ప్రాజెక్టులను నమూనాలను పరిశీలించి పరీక్షించి అందులో కొన్నింటిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయనున్నారు కొన్నింటిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయనున్నారు. విద్యార్థుల్లో పరిజ్ఞానాన్ని పెంపొందించే విధంగా విద్యార్థులను ప్రోత్సహించే విధంగా ఎంపికైన వాటికి పురస్కారాలు అందజేయనున్నారు ఈ క్రమంలో సైన్స్ విభాగంలో ఆహారం ఆరోగ్యం పరిశుభ్రత రవాణా సమాచార ప్రసారం ,సహజ వ్యవసాయం, విపత్తు నిర్వహణ,గణిత నమూన గణన ఆలోచన వ్యర్థాల నిర్వహణ,వనరుల నిర్వహణల సంబంధించిన అంశాల్లో ఎంపిక కాబడిన కొన్నింటిని భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక శాఖ వారు జనవరి 2025లో నిర్వహించనున్న రాష్ట్రీయ బాలల వైజ్ఞానిక ప్రదర్శనకు జూనియర్ సీనియర్ విభాగాల నుండి ఎంపిక చేస్తారు.

**వైజ్ఞానిక ప్రదర్శనకు పెరుగుతున్న ఆదరణ:**

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని ఆలోచన ఆత్మకు ధోరణి వెలికి తీసే విధంగా సృజనాత్మకతను వెలికి తీసే విధంగా ఉంటున్నటువంటి వైజ్ఞానికే ప్రదర్శనకు వరంగల్ జిల్లా వివిధ మండలాల నుండి తిలకించుటకు అనేక ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల నుండి విద్యార్థులు అధికంగా వస్తున్నారు.ఈ వైజ్ఞానిక ప్రదర్శన గురువారంతో ముగించడంతో పెద్ద ఎత్తున సైన్స్ ఫెయిర్ లో పాల్గొంటున్న విద్యార్థులతో పాటు దానికి కిలకించటానికి కిలకించడానికి వస్తున్న సౌకర్యార్థం వస్తున్న విద్యార్థులు కూడా సౌకర్యార్థం 26 నుండి 28 వరకు నర్సంపేట శివాని పబ్లిక్ స్కూల్లో జరుగుతున్న వరంగల్ జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ కు సంబంధిత అధికారులు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం విశేషం.

---

## మణికొండలో అగ్నిప్రమాదం..

### - గృహప్రవేశ దీపం కిందపడి ఫ్లాట్లో చెలరేగిన మంటలు!

**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 27 :** హైదరాబాద్ నగరంలో వరుస అగ్నిప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. మంగళవారం మధ్యాహ్నం జీడిమెట్లలోని ఫ్యాబ్స్ పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకోగా.. దాదాపు రూ.100 కోట్ల మేర ఆస్తి నష్టం వాటిల్లింది. ప్రమాదం ధాటికి మంటలు ఆకాశానికి ఎగబాకాయి. వీటిని అదుపు చేయడానికి అగ్నిమాపక సిబ్బందికి తలకు మించిన భారంగా మారింది. ఎట్టకేలకు అదే రోజు అర్ధరాత్రి సమయానికి మంటలు అదుపులోకి వచ్చాయి. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటన ఇంకా కళ్లముందు మెదులుతుండగానే మణికొండ పరిధిలోని పుప్పాలగూడలో మరో అగ్నిప్రమాదం జరిగింది. మణికొండ, రామంతపూర్లోని ఈఐపీఎల్ అపార్ట్మెంట్లోని 9వ అంతస్తులోని ఓ ఫ్లాట్లో మూడురోజుల క్రితం గృహప్రవేశం జరిగింది. సంతోష్ అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో గృహ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా కలశం వెలిగించి.. అంతా నిద్రపోయారు. అక్కడ వెలిగించిన దీపం బుధవారం తెల్లవారు జామున కిందపడింది. దీంతో మంటలు అంటుకోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గమనించిన సంతోష్ కుటుంబం ఇంట్లో గ్యాస్ స్టౌవ్ను ఆఫ్ చేసి, వెంటనే కిందకు పరుగులు తీశారు. అపార్ట్మెంట్ వాసులు కూడా భయంతో బయటకు పరుగులు తీశారు. అనంతరం ఫైర్ స్టేషన్కు సమాచారం అందించారు. హుటాహుటిన అక్కడకు చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపుచేశారు. మంటలు ధాటికి ఇంట్లో ఉన్న ఇంటీరియర్ డిజైనర్ పూర్తిగా కాలిపోయింది. గృహప్రవేశం చేసిన రెండు రోజులకే అగ్నిప్రమాదం జరగడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. బుధవారం తెల్లవారు జామున 3.30 సమయంలో ఈ సంఘటన చోటుచేసుకున్నట్లు సమాచారం. మంటల తాకిడికి పార్కింగ్లో ఉన్న మరో ఎనిమిది బైకులు దగ్ధమయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న ఉప్పల్ పోలీసులు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మహారాష్ట్రలో రాష్ట్రపతి పాలన విధించాలి

### - ఎంపీ సంజయ్‌రౌత్ కీలక వ్యాఖ్యలు!

**తొలి అక్షరం/ముంబై, నవంబర్ 27:** మహారాష్ట్రలో తదుపరి ముఖ్యమంత్రిపై సందిగ్ధత కొనసాగుతోంది. ఈ క్రమంలో శివసేన (యూటీబీ) నేత, ఎంపీ సంజయ్‌రౌత్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. గత అసెంబ్లీ గడువు ముగిసినప్పటికీ మహాయుతి కూటమి కొత్త ప్రభుత్వ ఏర్పాటులో విఫమైందంటూ మండిపడ్డారు. ఇప్పటి వరకూ సీఎం ఎవరు అనేది నిర్ణయించలేకపోయింది. వెంటనే రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని ఆయన డిమాండ్ చేశారు. "ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి భారీ మెజారిటీ సాధించింది. మంగళవారం (నవంబర్ 26)తో అసెంబ్లీ గడువు ముగిసింది. అయినప్పటికీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదు. ఇప్పటి వరకూ సీఎం ఎవరో కూడా నిర్ణయం తీసుకోలేదు. అలాంటప్పుడు ప్రభుత్వం ఏర్పాటు ఎలా సాధ్యమవుతుంది. శాసనసభ పదవీకాలం 26తో ముగిసింది కనుక రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలి" అని సంజయ్‌రౌత్ అన్నారు. ఇదిలాఉంటే.. ఇటీవల వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మహాయుతి కూటమి బంపర్ మెజారిటీ సాధించిన విషయం తెలి సిందే. మొత్తం 288 అసెంబ్లీ స్థానాలకు గాను ఈ కూటమి 230 స్థానాలను కైవసం చేసుకుంది. ఇందులో బీజేపీ 132, శివసేన 57, ఎన్సీపీ 41 స్థానాలు గెలుచుకున్నాయి. దీంతో ప్రభుత్వ ఏర్పాటు కోసం మంగళవారం సీఎం ఏక్‌నాథ్ షిండే తన పదవికి రాజీనామా చేశారు. ఇప్పుడు ఢిల్లీ పెద్దలు మహా రాష్ట్ర తదుపరి సీఎంను నిర్ణయించడం కోసం తర్జనభర్జన పడుతున్నారు.

## మెడికల్ ఆఫీసర్ తొలగింపు.. ముగ్గురు సిబ్బందిపై వేటు

**తొలి అక్షరం/లక్నో,నవంబర్ 27:** ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీ ఆస్పత్రిలో జరిగిన అగ్నిప్రమాదంలో పది మంది శిశువులు మృతిచెందిన విషయం తెలిసిందే. ఆ ఘటనపై ఆ రాష్ట్ర సర్కారు చర్యలు తీసుకున్నది. ఝాన్సీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర సింగ్ సెంగార్‌ను తొలగించారు. ఆ కాలేజీకి చెందిన మరో ముగ్గురు సిబ్బందిని సస్పెండ్ చేశారు. నవంబర్ 15వ తేదీ జరిగిన ప్రమాదానికి చెందిన నివేదికను నలుగురు సభ్యుల కమిటీ ఇచ్చింది. డిప్యూటీ సీఎం బ్రజేశ్ పాఠక్ ఈ చర్యలు తీసుకున్నారు. ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖ బాధ్యతలు ఆయనే చూసుకుంటున్నారు. కమిటీ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా మహారాణి లక్ష్మీ భాయ్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌ను తొలగిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వేటుకు గురైన ముగ్గురు సిబ్బందిలో.. ఓ చీఫ్ సూపరింటెండెంట్, జూనియర్ ఇంజినీర్, వార్డు నర్సు ఉన్నారు. ఎలక్ట్రికల్ ఇంజినీర్ సంజీత్ కుమార్, ఎన్ఐసీయూ వార్డు ఇంచార్జీ నర్సు సంధ్యా రాణి, చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ సునితా రాథోడ్‌పై వేటు వేశారు.

# ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యం కొనుగోలు చేయాలి

**● విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులకు కలుగకుండా అధికారులు చర్యలు చేపట్టాలి**
**● ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా వైద్యం అందించాలి**
**● జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్27:** ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులు శుద్ధి చేసిన ధాన్యం కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అన్నారు.బుధవారం కొత్తగూడ మండలం పోగుల్లపల్లి, ఓటాయి, రేన్యాతండ, సాయిరెడ్డిపల్లి, గంగారం మండలం కోమట్ల గూడెం గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు ఇబ్బందులు కలుగాకుండా కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



రైతులు శుద్ధి చేసిన ధాన్యం మ్యాచ్చుర్ వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. అక్కడ పనిచేస్తున్న అగ్రికల్చర్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ లతో ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం, రైతుల వివరాల రిజిస్టర్ లను తనిఖీ చేశారు. కొనుగోలు విషయంలో ఎలాంటి అవకతవకులు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నిబంధనల ప్రకారం మేర తేమ, తాలు,చెత్త లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకురావాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రత్యేక ద్రుష్టి సారించాలన్నారు. రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకొని మద్దతు ధర పొందాలని కోరారు. ధాన్యం కొనుగోలు పై జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ వహించి నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. అనంతరం కొత్తగూడ మండలంలోని సాయి రెడ్డీ పల్లి, గంగారం మండల ఆశ్రమ పాటశాల, కస్తూరిభా గాందీ బాలికా విద్యాలయాలను తనిఖీ చేసి భోధనా తరగాతులను, డైనింగ్ హాలును, కిచెన్ షెడ్, టాయిలెట్ లను పరిశీలించి చుట్టూ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. విద్యార్థుల యొక్క నైపుణ్యతను అడిగి తెలుసుకున్నారు. గంగారం పి.హెచ్.సి ని తనిఖీ చేసి ఆసుపత్రికి వచ్చే పేషెంట్ లకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకొని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని డాక్టర్ లకు, సిబ్బందికి ఆదేశించారు.

# నలుగురు స్మరించే పుణ్యమైన పనులు చెయ్యాలి మానవుడు

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్27:** ఉప్పరపల్లి గ్రామం శివాలయం లో కార్తీక మాసం పూరస్కరించుకొని 2 వ రోజు హిందూ ధర్మ ప్రచారం పరిషత్తు తిరుమల తిరుపతి దేవస్థానములు చేపట్టిన 2వ రోజుఆధ్యాత్మిక కార్యక్రమాల్లో మొదటి రోజు మంగళవారం సాయంత్రం 6 గంటల నుండి విశిష్ట భాగవతం పై ఉపన్యాసకులు ధర్మాచార్య తిరుమల తిరుపతి దేవస్థానం బాధ్యులు దాస్యం రంగనాధ స్వామి రుక్మిణి శ్రీకృష్ణ పరమాత్మ ఘట్టాన్ని భక్తులకు ప్రవచనములు వినిపించారు.రుక్మిని దేవీ ఆ శ్రీ మహా విష్ణు స్వరూపమే శ్రీ కృష్ణుడు అని విశ్వశించి ఆరాదించి, సమస్త మానవలోకం ప్రకృతి, జీవాలు వృక్షలు అన్ని కూడా భవంతుని ఆదీనంలో ఉన్నాయని నేను వివాహము కోసం ఇష్టమై ఉన్నానని రుక్మి అనే బ్రాహ్మనోతమ్ముడు రాయభారీ ఐ శ్రీ కృష్ణ పరమాత్మ కు తెలియజేశారు.అట్టి భక్తు రాలుకు ప్రసన్నుడై వివాహం చేసుకున్నాడు.తన విశ్వరూపాన్ని చూపించాడు అపుడే రుక్మిణి దేవీ మూర్చిల్లినది, స్మరణకు నిలయం మనం చేసే మంచి



పనులు, నలుగురికి ని శక్తి కొలది సాయం చేస్తే ఆ దైవం ని వెంట ఉంటాడు అని చెప్పినారు.జన్నం పల్లి వానిశ్రీ, శ్రీ కృష్ణ భక్తి పాటలు భజనలు చేయించి కార్యక్రమం తీర్ధ ప్రసాధముతో ముగిసింది.

# 30న మహబూబ్‌నగర్‌లో రైతు సదస్సు

**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 27 :** రాష్ట్రంలో ఈ ఏడాది పాటు అనేక వ్యవసాయ సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్యర్ రావు అనానరు. బుధవారం గాంధీభవన్‌లో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జూమ్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు సంక్షేమానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను 30వ తేదీన మహబూబ్‌నగర్‌లో జరిగే రైతు సదస్సులో వివరించడం జరుగుతుందన్నారు. గురువారం మహబూబ్‌నగర్‌లో భారీ ఎత్తున వ్యవసాయ ప్రదర్శన ఉందన్నారు. మూడు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాల వారీగా ఆయా ఇంచార్జ్ మంత్రులు ఈ కార్యక్రమాలను తీసుకోవాలన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మహబూబ్‌నగర్ రైతు సదస్సు పెద్ద ఎత్తున విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ 12 నెలల్లో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేనంత గొప్ప కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో చేపట్టిందన్నారు. ఇప్పటికే సంవత్సరం పూర్తవుతున్న నేపథ్యంలో వరంగల్‌లో, వేములవాడలో భారీ బహిరంగ సభలు నిర్వహించి విజయోత్సవాలను



జరిపామన్నారు. 30న మహబూబ్‌నగర్‌లో పెద్ద ఎత్తున రైతు పండుగ నిర్వహిస్తున్నామని, ఈ రైతు ఉత్సవం గతంలో ఎవరు చేయలేనంత పెద్ద ఎత్తున జరగాలన్నారు. న భూతో న భవిష్యతి అన్నట్టుగా భారీ బహిరంగ సభ నిర్వహించి రైతులకు, వ్యవసాయానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు వివరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ పెద్దలు ప్రతి గ్రామంలో రైతులను మహబూబ్‌నగర్ తరలించాలని సూచించారు. అక్కడ జరిగే రైతు ఉత్సవాల్లో మన పెద్దలు చెప్పే కార్యక్రమాలు ప్రజలకు చేరే విధంగా చూడాలని సూచించారు.

# డిసెంబర్ నెలలో స్కూళ్లకు భారీగా సెలవులు

**● 9 రోజులు హాలీడేస్ వచ్చే అవకాశం**

**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 27 :** తెలుగు రాష్ట్రాల్లో దసరా నుంచి స్కూళ్లకు సెలవులు ఎక్కువగా వస్తుంటాయి. ఈ ఏడాది అక్టోబర్ నెలలో దసరా సెలవులు వచ్చాయి. దీపావళి కూడా అక్టోబర్ నెలలోనే వచ్చింది. దీంతో అక్టోబర్ లో స్కూళ్లకు ఎక్కువగానే సెలవులు వచ్చాయి. నవంబర్ లో పండుగలు లేకపోవడంతో పూర్తిగా బడికి వెళ్లిన స్టూడెంట్స్ కు మళ్లీ సెలవుల సీజన్ ప్రారంభం అయ్యింది. డిసెంబర్ నెలలో దాదాపుగా 9 రోజులు సెలవులు వస్తున్నాయి. వీటిల్లో 7 సెలవులు ప్రభుత్వ హాలీడేస్ కాగా... రెండు ఐచ్ఛిక సెలవులుగా ఉన్నాయి. ఇక మిషనరీ స్కూల్స్ లో 10 రోజులు హాలీడేస్ ఇచ్చే అవకాశం ఉంది. క్రిస్మస్ పండుగ సందర్భంగా మిషనరీ పాఠశాలల్లో అదనపు సెలవులు ఉంటాయి. డిసెంబర్ నెలలో పాఠశాలలకు భారీగా రానున్నాయి. డిసెంబర్ లో 5 ఆదివారాలు, ఒక రెండో శనివారం, క్రిస్మస్ హాలీడే కలిపి 7 రోజులు హాలీడేస్ ఉన్నాయి. కొన్ని పాఠశాలలకు క్రిస్మస్ ముందు లేదా తర్వాత రోజు కూడా సెలవు ప్రకటిస్తారు. దీంతో సెలవులు 8 రోజులకు చేరాయి. మిషనరీ పాఠశాలలకు విద్యాశాఖ అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం 5 రోజులు సెలవులు ప్రకటించింది. డిసెంబర్ 23 నుంచి 27 వరకు ఐదు రోజులు హాలీడేస్ మంజూరు చేశారు. డిసెంబర్ లోని 5 ఆదివారాలు కలిపి మొత్తం 10 రోజులు మిషనరీ పాఠశాలలకు సెలవులు రానున్నాయి. రెండో శనివారం సెలవుతో కలిపితే వీటి సంఖ్య 11కు చేరుతుంది. ఇక జనవరిలో సంక్రాంతి సెలవుల సందడి ఉంటుంది. డిసెంబర్, జనవరి సెలవులు పూర్తైన తర్వాత విద్యార్థులు పరీక్షల సన్నద్ధత మొదలవుతుంది. ఏపీలో క్రిస్టియన్ మైనారిటీ విద్యాసంస్థలకు డిసెంబర్ 22 నుంచి 29 సెలవులు ఇచ్చే అవకాశం ఉంది. ఏపీలో మరోసారి స్కూళ్లకు వరుస సెలవులు వచ్చే అవకాశాలున్నాయి. వర్షాకాలంలో భారీ తుపానులు, వరదల కారణంగా భారీగా సెలవులు వచ్చిన సంగతి తెలిసిందే. మరోసారి ఏపీకి తుపాను ముప్పు పొంచివుండటంతో అప్రమత్తం ఉండాలని వాతావరణశాఖ హెచ్చరించింది. దీంతో వర్షప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో స్కూళ్లకు సెలవులు ప్రకటించే అవకాశం వుంది. తీవ్ర వాయుగుండం ప్రభావం ఏపీ, తమిళనాడుతో అండమాన్ నికోబార్ దీవులపై ఎక్కువగా ఉంటుదని ఐఎండీ తెలిపింది. ఏపీలోని దక్షిణకోస్తా, రాయలసీమలో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వెల్లడించింది.



# ఆకర్షణీయమైన వేదికలుగా పర్యాటక కేంద్రాలు

**● సాహస జల క్రీడల కోసం అభివృద్ధికి అడుగులు ● 34 జలవనరుల్లో స్పీడ్, హౌస్‌బోట్లు ఏర్పాటుకు చర్యలు**

**తొలి అక్షరం/హైదరాబాద్, నవంబర్ 27 :** తెలంగాణ రాష్ట్రంలోని నదుల బ్యాక్‌వాటర్లు, రిజర్వాయర్లు, చెరువులను సాహస జల క్రీడల కోసం ఆకర్షణీయమైన వేదికలుగా మారుస్తున్నట్లు పర్యాటక అభివృద్ధి సంస్థ ప్రకటించింది.ఈ లక్ష్యంతో, 34 జలవనరులను బోటు షికారు సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటోంది.ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య విధానంలో (పీపీపీ) ఈ కార్యక్రమాలను అమలు చేయడానికి ప్రణాళికలు రూపొందించినట్లు సమాచారం.మొదటగా, హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్, సోమశిలలోని కృష్ణా నది బ్యాక్‌వాటర్‌లలో సరికొత్త బోటింగ్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు సమాచారం. ఈ రెండు ప్రదేశాల్లో టెండర్ల ప్రక్రియ ముగిసిన తర్వాత, ప్రైవేటు సంస్థలతో ఒప్పందం కుదుర్చుకోవాలని భావిస్తున్నారు.డిసెంబరు 4నుంచి స్పీడ్ బోట్లు, ఇతర సాహస జలక్రీడలు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నట్లు పర్యాటక అభివృద్ధి సంస్థ వర్గాలు తెలిపాయి. రాష్ట్రవ్యాప్తంగా జలపర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు, పలు జిల్లాల్లో వాటర్ స్పోర్ట్స్ కార్యక్రమాలను ప్రవేశపెట్టేందుకు టూరిజం సంస్థ జలవనరులను ఎంపిక చేసింది.హుస్సేన్‌సాగర్, సోమశిల, కరీంనగర్ లోయర్‌మానేరు డ్యాం, రామప్ప చెరువు, లకారం, మధిర చెరువులు, నాగార్జునసాగర్‌లో కృష్ణా నది (హౌస్‌బోట్), బుద్ధవనం వద్ద కృష్ణా నది (హౌస్‌బోట్), గోదావరిఖని వద్ద గోదావరి నది, మహబూబ్‌నగర్, సిద్దిపేట కోమటిచెరువు, భద్రకాళి చెరువు, కోటిపల్లి రిజర్వాయర్, రంగనాయకసాగర్, కొండపోచమ్మ సాగర్, కడెం రిజర్వాయర్ వంటి వివిధ జలాశయాలను జాబితాలో చేర్చారు. ఈ ప్రదేశాల్లో స్పీడ్ బోట్లు, డీలక్స్ బోట్లు, హౌస్‌బోట్లు, అలాగే పర్యాటకులకు మరిన్ని సౌకర్యాలు అందించే ప్రణాళికలు ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో మధిర వద్ద జలక్రీడలతో పాటు కాటేజీలు, రెస్టారెంట్లు, పిల్లలు ఆడుకునే పరికరాల ఏర్పాటు కోసం టెండర్లు పిలిచారు. సంగారెడ్డి జిల్లా సింగూరు రిజర్వాయర్‌లో 25-30 మంది ప్రయాణించేలా డీలక్స్ బోట్లు, కాటేజీలు, కెఫెటేరియా, ఓపెన్ జిమ్ వంటి సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. ఖమ్మం జిల్లాలో జమలాపురం చెరువు వద్ద కూడా పర్యాటకుల సౌకర్యాల కోసం టెండర్లు పిలిచారు. 20, 40 సీట్లతో బోట్లు, కాటేజీల నిర్మాణం చేపట్టేందుకు టెండర్లు ఏర్పాటు చేశారు.

# ఖమ్మం జిల్లాలో వృద్ధ దంపతుల దారుణ హత్య!



**తొలి అక్షరం/ఖమ్మం, నవంబర్ 27:** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కేంద్రంలో వృద్ధ దంపతులు దారుణ హత్యకు గురయ్యారు. నిద్రిస్తున్న ఇద్దరినీ దిండుతో మోది హత్య చేసినట్లు భావిస్తున్నారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఎర్ర వెంకటరమణ (68), కృష్ణకుమారి (62) అనే దంపతులు నివాసం ఉంటున్నారు. ఈ దంపతులిద్దరినీ మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు హతమార్చారు. బుధవారం మధ్యాహ్నం గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో విషయం బయటికి తెలిసింది. ఇంట్లో దంపతులు ఇద్దరే ఉండటాన్ని అదునుగా భావించిన దుండగులు బంగారు నగలు, నగదు కోసమే హత్య చేసి ఉంటారని తొలుత భావించారు. కాగా హత్య అనంతరం ఇంట్లో బంగారం, నగదు ఎక్కడివి అక్కడే ఉండటంతో ఇవి పక్కా ప్రణాళికతో జరిగిన హత్యలుగా పోలీసులు అంచనా వేస్తున్నారు. వెంకట రమణకు పెరాలసిస్ ఉండటంతో కాస్త ఆదరవు కోసం ఇంట్లోని ఒక గదిని గుర్తు తెలియని వ్యక్తులకు కిరాయికి ఇచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. కాగా దంపతుల హత్య అనంతరం వారు కనిపించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. ఇటు క్లూస్ టీం బృందం కూడా పరిశీలన జరుపుతోంది. కాగా ఇంటి సమీప ప్రాంతంలోనే కారం పొడి డబ్బాతో పాటు శీతల పానీయాల బాటిల్స్ లభించడంతో అనుమానంతో వాటిని సేకరించారు. ఎలాంటి ఆధారాలు దొరక్కుండా ఇంటి చుట్టూ కారం పొడి చల్లినట్లు ఆనవాళ్లు కనిపించాయి. అయితే వృద్ధులైన ఆ ఇద్దరిని హతమార్చాల్సిన అవసరం ఎవరికి ఉంటుందనే కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇంట్లో విలువైన వస్తువులు తస్కరణకు గురికాకపోవడంతో దీని వెనుక ఆ దంపతుల బంధువుల హస్తం ఏమైనా ఉంటుందేమో అన్న కోణంలో కూడా విచారణ జరుపుతున్నారు. ఏదిఏమైనా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రంలో వృద్ధ దంపతుల హత్యల ఉదంతం కలకలం రేపుతోంది.